Reg No M 757.

శ్రీ

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

అష్టావధాని, జనపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
ప్రచురింపఁబడుచున్నది.
గుంటూరుజిల్లా, పల్నాఁడుతాలూకా, జానపాడు.

సంపు 3.] 1911 సం॥ ఫిబ్రవరి [సంచిక 2.

విషయములు.

చందా నిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులు	రు 25-0-0	సహాయములకు	రు 5-0-0
పోషకులకు	రు 10-0-0	చందాదారులకు	రు 2-0-0

భారతీవిలాస ముద్రాక్షరశాల, నర్సారావుపేట.
Printed at the Bharathi Vilasa Press,
Narasarowpet. And published at Janapadu
by the Editor Astavadhani
Janapati Pattabhirama Sastry.
1911

ఈసంవత్సరముచందా యిచ్చిన—

స హా యు లు .

1 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
2 పిరాట్లసీతాకాంతంగారు, చింతపల్లి.
3 పిరాట్ల సత్యనారాయణగారు, చింతపల్లి.
4 కొప్పరాజుగురుచంద్రశేఖరరావుగారు, ఫారెస్టుగార్డు, నేళ్లవాగు

ఇవ్వవలసినవారు—

5 దేవర సుబ్బానాయుడుగారు, తమ్మపూడి.
6 తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.
7 తడిసిన రామధర్మారెడ్డి దేశముఖుగారు, కొమ్మెడ.
8 కాకుమానుహనుమయ్యగారు, నర్సారావుపేట.
9 రాజశేఖరుని లక్ష్మీనారాయణగారు, కరణం, చిట్యాల.
10 కంచర్లలక్ష్మయ్యగారు, ఫారెస్టుగార్డు డిటో
11 కోలాపిచ్చిరెడ్డిగారు, గ్రామమునసబ్, దాచేపల్లి.
12 గోపాలునిరామలింగయ్యగారు,ముప్పాళ్ల.
13 వెలుగూరి పిచ్చయ్యగారు, పెదకొదమగుండ్ల.
14 నైషధంసీతాకాంతంగారు, మోరంపూడి.
15 ఘడియారం వెంకట శివశాస్త్రి, గారు, సంగంజాగర్లమూడి.
16 శేకూరి వెంకటకృష్ణయ్యగారు, కరణం, శేకూరు.
17 నూతక్కి నరసింహ నాయుడుగారు, విలేజిమునసబ్, మండడం.
18 బూదరాజు వెంకటసుబ్బయ్యగారు, కరణం, స్వర్ణ
19 ఏలేశ్వరంవెంకటసుబ్బారావుగారు వకీలు,సిద్దిపేట.
20 కలవలపల్లిరంగయ్యశాస్త్రిగారు,భాస్కరాచార్యులు, నేలూరు
21 మంచిళ్ళ నారాయణరావుగారు, కంభంపాడు.
22 గుజ్జాల వెంకటరెడ్డి దేశముఖుగారు, గుండవరం.
23 గంభీరరావుదేశాయిగారు, లింగన్నపేట.

మిత్రులారా!

అస్మద్గా ... ని సంప్రోక్షణ వ్యాజమున నం ... జేసినందుకై 24-7-07 న తేదీని నరసరావుపేట డిస్ట్రిక్టు మునసబు కోర్టులో నేను దాఖలు చేసిన దావా కోర్టువారిచే నింతపర్యంతము విమర్శింపక పడ వేయంబడి యుండియుండి తుదకు గుంటూరు రడిషనల్ డిస్ట్రిక్టుమున సబ్ కోర్టుకు ట్రాన్సఫర్ చేయంబడినది. ఇంకను వాయిదా విధింపం బడలేదు. ఎండకాలము సెలవులు వెళ్ళినమీందంగాని విచారణ కుం దీసికొనరు. కొందఱు కంసాలు లీవ్యాజ్య మిదివఱకే తోసి వేయంబడెనని ప్రకటించుచుండిరి. వారి కీయసత్యప్రకటనలు స్వభా వమే. సామర్లకోట వ్యవహారములోం గూడ నేమేమో వెఱ్ఱివ్రాత లు వ్రాయుచుండిరి. అందుం గులసంబంధ మెంతయున్నది యీక్రిం ది యుత్తరమువలనం గనిపెట్టుండు.

శ్రీ వేదమూర్తులయిన జానపాటి పట్టాభిరామశాస్త్రిగారి సన్నిధికి—

తమయుత్తర మిదివరలోనే యందినది. నామీంద దావా పెదపూడి సూరయ్య యను కంసాలి చేసినాండు. మతవిషయమై పెద్దాపురపు మునసబు కోర్టులోను, కాకినాడ సబారినేటు కోర్టు లోను, ఏమియుం జెప్పలేదు. అమ్మవారిని ముట్టుకొనుటకును హ క్కులేదనియుం బెద్దాపురము కోర్టులో నతను కంసాలిని మాదిగ వాండన్నానని రు 20-0-0 లును కాకినాడకోర్టులో నాభార్యకు ప్ర యోగము చేసినన్నానని రు 30-0-0 లును జరిమానా నాకు విధిం చినారు. కొన్ని ఖర్చులుకూడ నాకుం గట్టినారు. పై కంసాలియు నేనును హైకోర్టులో మరల నపీళ్లు చేసినాము. నిన్నటిరోజున మద్రా సునుంచి వచ్చినాను. చిత్తగించవలెను.

ది 18-3-11 అప్పల బుచ్చివెంకయ్య.

వీరికిఁ గవిగండపెండేరము కావలయునఁట! ఇక్కడికి వీరి సర్వోత్కృష్టమ్మన్యత్వము స్పష్టపడినదా! నేఁటికాలమునకు వీరాంధ్రకవితాపితామహులు కాఁబోలును! చూచితిరా! వీరి యాశాపాశ మెంతనిడుపుగా నున్నదో! కావుననే శ్రీపోతరాజుగారు "ఆశాపాశము దాఁ గడు న్నిడుపు లేదంతమ్ము రాజేంద్ర!" అని వ్రాసియున్నారు. క॥ వీరఁట! శ్రీవారికినఁట వారక బిరుదంబు నొసఁగువారఁట! వారి వ్వారికిఁ బెండేరమ్మఁట! దూరాలోచనము మాని తొడుగుదురో క్కా॥ ౧॥ తొడుగుదురుగాక, ఓయాంధ్రకవితాపితామహా! నీవిట్టికట్టెలమోఁపుఁ గవిత్వమును జెప్పియే పెండేరము నందితివా! ఔరా! పెండేరము!

శా॥ పెండేర మ్మనఁ బిండివంట తినుటో! పెంపేది గూర్చుండియుం బండార మ్మది పైటి కెక్కు దని డంబాల్ కొట్టుటో! లేక యుద్దండుల్ దేశముఁ దిట్టిపోయుటో! యసత్యం బాడుటో కాదు వాక్ప్రౌఢుల్ పండితమండనుల్ గలసభన్ సాధించి పొందన్ దగున్॥ ౨

చ॥ తిరుపతివేంకటేశ్వరుల తేజము సైఁపఁగ లేక మూలలం। దిటికినవీరి కెట్లు లగియించునొకో! కవిగండపెండరం। బరిది విశేష మియ్యది "సమర్థులు గా" రని చెప్పఁబొంకెఁ బెం। డెర మెటుకఁ దుండఁగా వలయునే! జగ మయ్యది మున్నె యుంగదే॥

ఓసోదరులారా!

క॥ వారి నటుంచుఁడు మీరే। వ్వారి జయించితిరి చెప్పి పైచుకొనుఁడు పెండేరము ననేకపము పై। నూరేగుఁడు సమ్మతింతు రోరు లప్పట్లన్॥ ౪

ఉ॥ మావటివాండ్రు లేనుఁగుల మాటికి నెక్కరె! దోమ లీఁగ లం। దే వసియింపవే తలుచు; నింతులు దాల్పరె! కాళ్ళ కందెలున్। బావడముల్; కవిత్వమున వచ్చెనె వారల కీవిశేషముల్ శ్రీవహియించునే! కుకవిచేఁ బడు సేల్వాలుఁ బెండెరమ్ములున్॥

పైబిరుదుపద్యమువలన నాధునికకవిగండభేరుండుల మనువమ్మక ముండుట స్థిరీకరించుకొని మఱియు నిందు వీరు తిరుపతివేంకటేశ్వరులకవిత్వమును స్వీయపైత్యముచే బాడొనరించినవి మఱికొన్ని చూపుచున్నాఁడను.

"మనోరథప్రవా। హములను వేగువల్ గడుప నయ్యెను మాకు మహీపురందరా!,,

(౯పుట)

ఇది నానారాజసందర్శనములో 6 వ పేజీలోని "ప్రభు విచ్చె వేనూటపదియా ఱు లనునట్టిస్వప్నమ్మలే ధనార్జనము లాయె" అనుదాని శిష్యపరమాణువు.

"గంధుతుమ్మెదలచొక్కమ్ము గల్గినచూపు
నల్లగల్వలతో రణములు గట్ట,,

(84 వపుట)

ఇది శ్రవణానందములో 52 వ పుటలోని

"కలువు లీ నెడికన్నుఁగవ వీథినల్లడల్ నల్లగల్వలతోరణములు గట్ట" అనుదాని కర్ణాంగము.

"సుతులు లేకున్నఁ బరలోకగతులు సున్న,,

(51 వపుట)

ఇది దేవీభాగవతప్రథమస్కంధములో 16 వ పుటలోని—

"సుతులఁ గనకున్నఁ బరలోకగతులుసున్న" అనుపాదములో లీన మగుచున్నది, మఱియు ననేకములిట్టివి చూపవచ్చును.

"అసుధాధార నించు మాయాశుధార,,

ఇయ్యది తే॥గీ॥ అసుధాధార యనవలె నంతె కాని యాశుధా రనఁ దగ దిట్టి యార్యజనులకవిత" అసుభాగవతుల కృష్ణశా(స్త్రి)గారి కవితనుండి తస్కరణము, ఒకవిశేషము ఈపద్యములోఁ దిరుపతివేంకటేశ్వరులకపనముం గూర్చి యితరులువర్ణించిరి. అది కాదని వీరు తమంతటఁ దామే చెప్పికొనిరి. ఇఁక నీవిషయమును ముగించి మఱియొకవిషయమునకు వత్తము ఈమాత్రమెవరికేనిఁ దమకు గౌరవము గలవారికవనమునుండి బుద్ధిపూర్వకముగా వచ్చుటయును గలదు. యాదృచ్ఛికముగా వచ్చుటయును గలదు కాని వీరికిని వారికిని గలసంబంధ మెట్టిదో యెఱిఁగినవారు తుది దానికి సమ్మతింపరుగదా! ఇది గురుధనముగా హరించితిని కూళతనమ్మున నేను దిర్పతీ యని వ్రాయుసమయమునకు జ్ఞప్తికిఁ దగుల లేదు కాఁబోలును!

"మీకుఁ దిరుపతివేంకటకవులయందుఁ బ్రామాణికత్వబుద్ధియున్నట్లుతోఁచుచున్నది అది మాకును సమ్మతమే" అని విమర్శనాఖండనములో వ్రాయించిరి నా ప్రామాణికత్వమునుమాత్రమే వీరు సమ్మతింపఁగాఁ బైని చూపిన తస్కరణము వీరికిని బ్రామాణికత్వ మున్నట్లు స్ఫుటపరచుచున్నది. ఔరా! తటస్థించినంతపఱకు వారి

పాదములు కైకొని కైకొని తుదకు జుట్టుపట్టుకొందమన్నను దమజుట్టే యొరులకీవల సి వచ్చుచున్నది చూచితిరా! ఏమో! అట్లననేల! వీరిపాదములనే తిరుపతివేంకటేశ్వరులు గ్రహించి రనుకోఁ గూడదా! ముందు వచ్చినచెవులకన్న వెనుక వచ్చిన కొమ్ములు వాఁడి యనియుఁ గూలికి వచ్చి పాలికి మాటాడె ననియు లోకోక్తు లూరక పుట్టినవా! అదిగాక వీరు ప్రాథమికులుగదా! చూడుఁడు.

"ఈకవితావిధానమునకు మేమే ప్రాథమికుల మగుటచేఁ బ్రచ్ఛకులకుఁ గవులకుఁ గొన్ని నిబంధనము లేర్పరుచుచున్నాము"

(28వ పుట)

ఏవకారో విషయాంతరవ్యవచ్ఛేదార్థః,, "మేమే" ఇంతకన్న "మేమ్మే"యన్నచో ననుగుణముగ నుండు నేమో! ఈఘంటాశతమునకు వీరే ప్రాథమికులఁట "ఘటికాశతగ్రంథకరణధుర్య" అనుభట్టుమూర్తియు "శ్లో" తత్రాద్యఘటికార్థనిర్మితశతశ్లోకీ" యనుమధురవాణి (వేశ్య) యులోనగుకవిశిరోమణులు వీరిస్మృతికిఁ దగుల లేదు కాఁబోలు! అవును "నాముందఱను నీసానిపణమా! అన్నట్లు భట్టుమూర్తి యుఃకశ్చిగాఁడును నావేశ్యయును నొకలెక్కా? పో నిం డతఁడును నామెయు గడియలోఁ జెప్పువాఁడును నరగడియలోఁజెప్పునదియును గాని వీరు రెండుగడియలన్నరలోఁ జెప్పువారు గాన నిందులకు వీరె ప్రాథమికులు గావచ్చు ననుకొందమా! అదియును గుదురదు, "శతేపంచాశన్న్యాయము బాధకముగదా! అయినచో వీరిప్రాథమికత్వమెట్లు కుదురును! ఇట్లు కుదురును, ప్రకర్షేణ, అథమః, ప్రాథమః, మిక్కిలి చిగురుకాల మని యనుకొందము, పిమ్మటతత్ప్రత్యయమును జేసికొన్నచో వీరుప్రాథమికు (తుదివార) లగుదురు కాని యీయథమశబ్దముసంఘటితమగువ్యుత్పత్తినిబంధనల నేర్పఱచుట కొప్పికొనదు. లేదా మొదటివ్యుత్పత్తినే యంగీకరించి వెనుకటి కాలమునకుఁ గాదు ప్రకృతకాలమునకు వీరు ప్రాథమికు లనుకొందుమా! శ్రీమాన్ బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులుగారు (ఆత్మకూరుసంస్థానపండితులు) బాధింతురు. మఱియుఁ దిరుపతివేంకటేశ్వరుల మూలస్థానేశ్వరశతకము (1894 వ సం॥రమున నచ్చైయున్నది) బాధకము, ఈమాట యసత్యమందురా! 1908లో నచ్చుయినట్టియు 1894 లో రచింపఁబడినట్టియు, చెప్పఁజేసితికదా! చెలఁగి మూలస్థానపతిమీఁద గంటలోఁబద్యశతము" అనుమాట నేను చెప్పినది కాదుగదా (శతావధానసారము 39 వ పుట చూడుఁడు ఇట గంట యని యున్నది కాని ఆశతకము

తుదను , "అర్థయామార్థ కాలే" (౫ ౧-౧౮ పీసములు) అని యున్నది, దానిముఖ పత్ర మిటులున్నది శ్రీరస్తు, శ్రీమూలస్థానేశ్వరస్తుతిశతకం, తిరుపతి వేంకటీయాం, సదాచారవర్ధనీసభాయాః, ఉపాగ్రాసనాధిపతినా, కప్పచ్ఛిలక్ష్మయనామ్నా విదుషా పరిశోధితం సత్ తేనైవ, సింహపురీ (నెల్లూరు) స్థశ్రీనిక్షోర్వ్యాభిధముద్రాక్షరశాలాయాం ముద్రాపితం సత్, విజయతేతరాం, 1894 సం॥ ఇట్లు చెప్పఁ డని కోరినవారీలక్ష్మయ్యశాస్త్రులవారే అని తుట్టతుదనున్న "శ్రీకప్పచ్ఛ్యన్వవాయోఽవద దిద మ్మదితం లక్ష్మణాఖ్యో బుధేంద్రః పద్యానా మద్య వక్తుం శతక మపి రయా చ్ఛక్తి రాస్తే న వేతి" అనుశ్లోకముకూడఁ దెల్పుచున్నది- శైలీపరిజ్ఞానమునకై యందలిశ్లోకములు మూఁడుమాత్ర ముదహరింపఁ బడుచున్నవి.

శ్లో॥ శాంతహృదంతనిశాంతేఽశ్రాంతం య శ్శ్యాంతవస్మదాశే తేసంతం
లసంత మనుయా మూలస్థానే శ్వరం భజామీశం॥

శ్లో॥ చిత్తం చిత్త మితి సదా, దీన స్సన్ విత్త మత్త భూపాలాన్
సేవితు మసమర్థోఽహం॥ మూలస్థానేశ్వరం

శ్లో॥ సతతామృతమతితాపసజనతాఘనతాపహారరతమనసం
గోరాడనసం సరసం॥మూలస్థానేశ్వరం

ఇట్టివా రనేకు లుండ వీరి కీప్రాథమికత్వ మెట్లు నిల్చునో ! ఎట్లోనిలుచుంగాక మాకావిచార మేల !

వీరు నిబంధన లేర్పఱచుట యేమైనది ! ఏమోఅయినది, వలసినచో "కానని వానినూఁతఁ గొని కాననివాఁడు విశిష్టవస్తువుల్ కాననిభంగి" అనుప్రహ్లాదోక్తిని జదివికొనుఁడు.

"ఒకవస్తువును నూఱుపద్యములచే వర్ణింపుమని చెప్ప రాదు"

ఇదిపృచ్ఛకశాసనము కాబోలును ఏల చెప్పరాదో! ఇంతకుమున్ను చూపిన మూలస్థానేశ్వర శతక మొకవస్తువును గూర్చినది కాదా! ఇది మరల "సందర్భపద్యములో నిబంధనలను జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది. ఈవిషయము ముందు వీరియవిధానములో నిపద్యములనుగూర్చి వ్రాయునప్పుడు విస్తరింపఁ దలఁచినూచీకటాహాన్యాయమునఁ

బ్రకృతము వీరియష్టావధానాంతర్నాటకమునకు నాంది బ్రారంభింపఁ బడుఁగాక.

(అంతర్నాటకము)

చ॥ ఒకనికి నుప్పు వేఱొకని కుల్లి యిఁకొక్కని కాముదంబు మి
ర్కొకనికిఁ గందు లొక్కనికి నొక్కనికిఁ బెస లల్ల మింక నొ
క్కొకనికి నేక కాలమున నొప్పఁగ నిచ్చుచుఁబద్దు వ్రాయున
య్యకు భగవంతుఁ డిచ్చు నలయష్టవధానికి బచ్చుకుఁ సిరుల్॥

(నాంద్యంతమున)

సూత్ర—(ప్రవేశించి) ఓయీ! విదూషకా! యిటు రమ్ము,
విదూ—(ప్రవేశించి) హి. హి, హి, హి, హి,
సూత్ర—ఏమీ యీ వెఱ్ఱినవ్వు,
విదూ—మళ్ళా మాట్లాడితే వెఱ్ఱినవ్వు నీది!
సూత్ర—వెఱ్ఱికాదురే, వేదుఱు,
విదూ—వెదురా! అవును మఱచినాను తెచ్చుకొనివొదను (పోఁబోవును)
సూత్ర—(ఆపి) వెదురు కాదు వేఁదుఱు
విదూ—అట్లా చెప్పండి వేద మందురు!
సూత్ర—అఘోరించినట్లేయున్నది వేదము కాదు వేఁదుఱు
విదూ—అనఁగా!
సూత్ర—అనఁగా వెఱ్ఱియన్నమాటయే
విదూ—తెలిసింది కాని ఇప్పుడు మీరు ప్రదర్శించునాటక మేది!
సూత్ర—ఆంధ్రప్రకాశికా శశిలేఖా సంవాదము,
విదూ—మా పెద్దపే రెట్టినారే!
సూత్ర—పేరునకేమి గాని, ప్రకాశిక ప్రవేశించుచున్నది-మనమనంతరకర్ణీయమునకుఁ ద్వరపడుదము, పద. (నిష్క్రమింతురు)

ప్రకా—(ప్రవేశించి) ఆహా! ఆకొప్పరపుజంటకవులధార యెంతచక్కఁగానున్నది. కావున నే బ్రి॥ శ్రీ॥ వేటూరిప్రభాకరశాస్త్రిగారు-

చ॥ నిరుపమసత్కవిత్వ రమణీయులు నద్భుతవేగ దివ్య వా

ష్కరులు మహాప్రవీణులును జాణలు దివ్యశతావధాన దు
స్తరతరతంత్రనిర్వహణ దక్షులు నెవ్వరటన్న మున్న మా
తిరుపతివేంకటేశ కవిధీరులఁ జెప్పుదు మిమ్ముఁ జెప్పుదున్॥

అని వీరియష్టావధానమును మెచ్చికొనిరి (యోజించి) దినమును వచ్చుచుండెడిశశి రేఖ నేఁ డేమొ యాలస్యముచేసినది.

శశి—(ప్రవేశించి) ఇదుగో! మాప్రకాశిక (సమీపించి) చెలీ! కుశలమా?

ప్రకా—నీదయవలనఁ గుశలమే. నేను నీరాకకయియే చూచుచున్నదానను. మొన్న (8) వ తేదీనిఁ బ్రకటించినయష్టావధానమున బ్రహ్మశ్రీ యత్యద్భుత శతావధానులపేరు నుంతయు నెత్తలేదేమి?

శశి—వా రెవరు?

ప్రకా—ఎవరా? రామకృష్ణగ్రంథమాల చూడ నేలేదా? అత్యద్భుతశతావధానులు

శశి—అయినచో మొన్న కన్యకాపరమేశ్వరియాలయమున నవధాన మయినతఱి వారిప్రశంసయే రాలేదే?

ప్రకా—ఆకొప్పరపుజంటకవు లిఁక నెవరి పేరులు చెప్పిరి.

శశి—నీ వంతయు నావలన నెఱిఁగియును మరల నడిగెదవేల! తిరుపతివేంకటేశ్వరుల నెత్తికొనుట నీ వెఱుఁగవా?

ప్రకా—(స్మృతినభినయించి) అవును, సభ్యులకోరికమీఁదను-

చ॥ అరుదుగ నిచ్చమెచ్చి విబుధావళియే తమశ్లోకమెన్నఁగా
హరువుగ శ్రీసమన్వితులునై విజయానుచరత్వమూని యా
తిరుపతివేంకటేశ్వరుల తీరునఁ జెప్పగనొప్పినారిలన్
దిరుపతివేంకటేశ్వర సుధీరులె శ్రీకనుపర్తివంశజా॥

శశి—చూచితివా! ఈ వేంకటసుబ్బరాయ వేంకటరమణ కవీశ్వరుల కవితాధార. ఆశువులో శ్లేషనుగూడ నెలకొల్పుట కెట్టిధారయుండవలెను? ఇట్టివా రేదో మసిపూసి మారేడుకాయఁ జేయుకవుల నెత్తికొనకుండుట తప్పుకాదు.

ప్రికా—వారియవధానమునకును దీనికిని దారతమ్యము నీ వేమి కనిపెట్టితివి !

శశి—నేనుగనిపెట్టుటయెందులకు ! నీ వీమధ్య దేశమాత నేచూచుటలేదా యేమి? ఆమెయిట్లువాక్రిచ్చినది.

"ఆస్థానకవులగు వెంకటరామకృష్ణకవులు వేర్వేఱ సాయములేక నవధానములు తప్పక చేయఁగలరా ? యని కొందఱికి సంశయముండెడిది. అయ్యది యిప్పుడు నివృత్తి యయ్యెను వేంకటరామశాస్త్రిగారియష్టావధానంబుగు రామకృష్ణశాస్త్రిగారిశతపాసంబును నేమో గాని యంత సంతోషదాయకములు గా లే వనుకొనిరి. ఈపంక్తులు నీవు చదువనే లేదా !

ప్రకా—చదివితిని గాఁ బోలు (స్మృతినభినయించి) అవును అక్టోబరు నెలపేపరులోఁ గాదు ! ఆ ! చదివితిని, ఒకసంశయము వారు శతావధానులే కాక యత్యద్భుతశతావధానులుగదా ! అష్టావధానమే బాగుగ నుండకుండుటకుఁ గతమేమో !

శశి—నా కేమి తెలియును, ఆసంశయము నీవే తీర్పవలెను.

ప్రకా—అయినచో గ్రంధమాల నాయొద్ద నేయున్నది. (పుస్తకము విప్పి) అబ్బే ! దీని కింత విచార మెందుకు ! వారు వ్రాసికొన్నపంక్తులే సాక్ష్యమిచ్చుచున్నవి.

"గురువారమున నొక యష్టావధానము జరుపఁబడెను, దానఁ బ్రాచీనంబు లగురీతుల వదలి...భాగము లేర్పఱుపఁ బడెను. (2వపుట)

ప్రాచీనరీతులు వదలినతరువాతఁ జే రెట్లువచ్చును, ప్రాచీను లేమిమూర్ఖులా !

శశి—అంతమాత్రముననే కాదు ఇంకను నేమేని లోపము లున్నవా ! ఏదీ ఆపుస్తక మిటు తెమ్ము,

ప్రకా—(ఇచ్చును)

శశి—(విప్పి) అబ్బో ! వీరియవధానమునకును దానికిని హస్తిమశకాంతరము గానున్నది. పిఠాపురపువారి యవధానములో కవిత్వమునకై మూడుగీతములుమాత్ర మున్నవి. కొప్పరపువారియవధానమున, తొమ్మిదిపద్యములున్నవి. మొదటివారిగీతములు మూడును నొకటే విషయమును జెప్పుచున్నవి, రెండవవా

రివిభిన్నభిన్నవిషయములను జెప్పుచున్నవి. తుట్టతుద నొకసమస్య మాత్రమే మొదటివారియవధానమునఁ గలదు రెండవవారియవధానమున రెండుసమస్యలు గలవు దానికిని దీనికిని గలతారతమ్యమును నీవే తెలిసికొనఁ గలవుగాన నవి చదువుచుంటిని.

రామకృష్ణ గ్రంథమాలలోని సమస్య-పూర్తి

ఖండను గొండఁ జొచ్చె నిదిగోయని పల్కె నువిస్మయమ్మునన్

ఉ॥ గొండలు రేఁగి లోకముల గుండలు సేయుచునుండఁ జూచియా
ఖండలుఁ డుద్ధతుండయి యఖండపరాక్రమ మొప్ప ఱెక్కలన్
జెండఁ గడంగుటన్ దెలిసి శీతనగాత్మజుఁ డబ్ధి వజ్రిరా॥(24వపుట)

కొప్పరపువారి. సమస్యాపూర్తి

కం॥ హారుఁడు గణపతికిఁ బోలెన్ సరసీజాతుండు నాభిజన్మునకుఁ బలెన్
గురుకీర్తి గన్నయాసా గరుఁ డుడుగణపతికిఁ దండ్రి గా వలెఁ జుమ్మీ॥

ప్రకా—ఎక్కడి కెక్కడ, ఆకవిత్వ మెక్కడ ఈకవిత్వ మెక్కడ నక్కెక్కడ దేవలోక మెక్కడ ! ఎట్లో యతిప్రాసము లతికి పేకేజీ చేసిన ట్లది యున్నది. ఇది చక్కఁగా గరుడుని సాగరునిఁగఁ జేసి కడు సొగసుగాఁ గనపఱచి పూరించినటు లున్నది. ఇంకను దారతమ్య మున్నదా ! అర్ధబిందువిషయమునఁ జర్చయించుకకల్గిననునివార్యము కాదు.

శశి—నిషిద్ధాక్షరి యిరువురును జెప్పిరి. కాని పిఠాపురపువారు సంస్కృతములోఁ జెప్పిరి వీరు తెలుఁగులోఁ జెప్పిరి ఇందుఁ గష్టమేదియో నీకు నేను జెప్పనక్కఱలేదుగదా !

ప్రకా—అవును తెలుఁగులోఁ జెప్పుట సంస్కృతముకన్న ననేకవిధములఁ గష్టము.

శశి—కొప్పరపువారిని అలఁతి, వలఁతి, పొలఁతి, గలఁతి. అనుపదములు చేర్చి సత్యభామ నరకాసురునితోఁ బోరువిషయము వచ్చునట్లు చెప్పుమనిరి—ఇదిగో పద్యము,

కం॥ నందాదివ్రజవాసుల । బొందల్ పెట్టింపవలయుఁ బుత్రులతోడన్
వ్రందించుం డరిపక్షుఁ । జెందినమజ్జనకు నుగ్రసేనుని ద్వరగన్ 52

కం॥ పోనీక మఱందిఁ జెల్లెలి । లోనం ద్రోయుండు నిగళగాఢాంఘ్రులుగన్
నానావిధశిక్షలచే । ఖూనీకిందగినవారు గోపకుమారుల్ 53

రా॥ (కృష్ణునిగూర్చి) ఆయుష్మంతుఁడా! ఏమి యింకను బ్రతీక్షించుచున్నావు? ఆదేవతావిరోధినిజూడు.

సీ॥ పూర్ణరోషావేశమునఁ గ్రిందిపెదవినిన్ హుంకరింపుచుఁ గొరుకుచున్నవాఁడు
కడుభయంకరముగాఁ గనుబొమల్ ముడివైచి నిన్ను నన్నును గాంచుచున్నవాఁడు
ఘూర్ణమానాక్షులం గ్రుద్ధులింతింతలై యొప్పఁ జెట్టిఁగఁ జేయుచున్నవాఁడు
గర్వాతిశయముచేఁ గన్నుమిన్నెఱుఁగక తిన్నఁగాఁ దలయూపుచున్నవాఁడు
కడుఁదళుకుకున వఱలోని కత్తిదూసి । చెన్నుమీరంగ ధరియించుచున్నవాఁడు
పూని మనతోడ వేగంబ పోరొనర్ప । నున్నతస్థలి దిగఁజూచుచున్నవాఁడు 54

కృ॥ (నవ్వి) ఆర్య!

తే॥ మేనమామ యనాత్మజ్ఞుఁ డైనవాఁడు । రాజసాంధుఁడు పుడమికిన్ రాజుకూడ
నిట్టివానిని నిర్బంధపెట్టిచంపఁ । గరుణ విడఁజాలకున్నది గా మనంబు 55

రాము॥ (రోషముతో)

భుజంగప్రయాతము.

ఇసీ క్షత్రియాపుత్ర! యిష్టా విమర్శల్
వెసన్ యుద్ధభూమిం బ్రవేశించికూడన్
అసాధుల్ జగద్ద్రోహులై నట్టివారిన్
గసిం జంప నీజన్మ కానయ్యె ధాత్రిన్॥ 56

కృ॥ (సందేహముతో) అన్నగారియాజ్ఞ యనతిక్రమణీయము (అని త్వరగా సమీపించును)

(తెరలోఁ గలకలము)

ఆహా

ఉ॥ చక్రముఁ ద్రిప్పుకొంచు నిరుచక్కులఁ గత్తి కటార్లు పూని బల్

కృ॥ (చిఱునవ్వుతో) అన్నయ్యా! స్వజనసంహారపాతకమునకుఁ జాలఖేదపడు మనస్సు నెట్లుసంతోషపెట్టుదు? అతిలజ్జాభరాక్రాంతమగునాననమే యొత్తజాలకున్నవాఁడఁ గావునవిచారశూన్యుఁడనై యెందుకింతసాహసముఁజేసితినాయని హృదయమున మిక్కిలితపించుచుంటిని.

రాము॥ ఛీ యేలయింత మూర్ఖత్వము. కదనభూమిని గంతులు వైచువీరులఁ జంపినవారి కెన్నటికిని హింసాదోషమాపాదింపదు. అం దాతతాయివధకుఁ జెప్పవలసియే లేదు.

ఆ॥ కాలుద్రవ్విపైకిగడబిడసేయంగ । నరుగుదెంచునట్టియాతతాయి
వినుతిఁజెందినట్టివేదాంతియగుఁగాకఁ బట్టిచంప రాదుబ్రహ్మహత్య 63

అని పెద్దలు చెప్పుచుందురు కావున రమ్ము రాజారిష్టదుఃఖమున మేనులుమఱచియున్న రాజాంతఃపురస్త్రీలనూరార్ప లోపలికిఁబోవుదము.

కృ॥ అట్లేయగుఁగాక (ఇట్లందఱు నిష్క్రమింతురు)

ఇది శ్రీజానపాటి పట్టాభిరామశాస్త్రిచే నాంధ్రీకృతంబగు
కంసవధమున షష్ఠాంకము.

కంసవధము.

సప్తమాంకము.

—:(౦):—

[అంతట విశ్వకర్మ ప్రవేశించును.]

విశ్వ—భగవంతుఁడగు వాసుదేవునానతి యీవిధంబున నైయుండె. ఎట్లంటేని?

సీ॥ దైత్యాధములతలల్ దఱిఁగి సర్వంసహ నిష్కంటకంబుగా నిల్పఁబడియె
ఖైదీలవిడిపించి కారాగృహంబులు తొలుఁదొల్తనే కూలఁద్రోయఁబడియె
భువిఁ గీర్తనీయమౌ భోజులవంశంబు చాలభాసిలునట్లు సలుపఁబడియె
నిఖిలదేవతలును నెఱికృతార్థులుగాఁగఁ ద్రిదివంపుబలుచిక్కుదీయఁబడియె
నెన్నిచేయఁబడిన నేమియీ కార్యముల్ । రాష్ట్రమెల్లనిపు డరాజకంబు
దానఁజేసినాదుమానసంబెంతయు । స్వాస్థ్యముఁ వహింపఁజాలదయ్యె 1

కావున నాకంసుని స్థానంబున నాతనితండ్రియును మామాతామహుండును నగు నుగ్రసేనునకుఁ బట్టాభిషేకము సేయనిచ్ఛయించుచున్నాఁడను. అందు కాపాపాత్మునిభయముచేఁ బాఱిపోయిన నాయందనురాగముగలపురజనులు సబహుమానముగా నాహూతులుకావలె. భోజవృష్ణ్యంధక కురుప్రభృతులగురాజు లందఱుం గూడవలె. పురములును గోపురములును మేడలును గోటలును మొదలగు విహారభూములు నిర్మింపఁబడవలె. రాజమార్గములును నగరవీథులును బురద్వారములును సౌధాగ్రములును నలంకృతములుకావలెమంగళాచారములగు మేళతాళములుసాగవలె స్వస్తివాచనములగు బ్రాహ్మణమంత్రఘోషములుప్రారంభముకావలె స్వర్గనివాసులగువారాంగనానహస్రములు నృత్యముసేయవలె అభిషేకోచితములగుసకలసంభారములును దయారుకావలె భేరీ కాహళ ఢక్కా మృదంగాది వాద్యములు మ్రోయవలె మఱియును.

కం॥ పురవీథులఁ దుమ్మడఁగఁగ । సరగునఁజల్లింపవలయుఁజందనజలముల్
మఱి యింద్రధనస్సులవలె। మెఱయఁగఁ గట్టింపవలయు మేల్తోరణముల్

ఇట్టిపురాణశ్లోకముల సమంజసము చేసికొనక నొకసామాన్య తత్త్వమున కెట్లుశక్యమ
గును. సర్వపురాణములయాశయమును నొక్కటే. శక్తిపరత్వము కొన్నింటియందును
శివపరత్వము కొన్నింటియందును విష్ణుపరత్వము కొన్నింటియందును బ్రహ్మపరత్వము
కొన్నింటియందును జెప్పఁబడియుండిన నుండుఁగాక అనేకనామరూపములు గలిగి
యుండుట యొక్కటేపరబ్రహ్మవస్తువునకు. పరమేశ్వరుఁడు భక్తుల కెవరి కెట్టినమ్మక
ముకలుగునో యట్టిరూపముఁ ధరించి యభీష్టము లొసఁగుచుండును. ఇందుకుఁ బ్రమా
ణము శ్లో॥ యాదృశీభావనాయత్ర సిద్ధిర్భవతితాదృశీ॥ మాత్స్య బ్రాహ్మ్య నారదీయాది
నానాపురాణములయం దుపాసకుల సౌలభ్యముకొఱకై నానాప్రకారములుగ బోధిం
పఁబడియున్నది. రామకృష్ణాద్యవతారములుగూడ నుపాసకులసౌలభ్యముకొఱకే య
నుగ్రహింపనగు శ్లో॥ నబుద్ధిభేదంజనయే దజ్ఞానాం॥ అనుగీతోక్తిచొప్పునఁబలుపోకలు
పోయెడిపామరులబుద్ధులకు భేదగల్పింపక వారివారికి రుచించెడి దేవతోపాసనమే ని
ర్దేశింపనగును. ఇంతయేల వర్తమానమునజరిగెడిజనపరిగణనపువర్ణవ్యవస్థలోఁ గంసా
లులు తమ్మునువిశ్వబ్రాహ్మణులుఁగాఁజేర్పవలసినదని పైయధికారుల కర్జీలిచ్చికొనుట
యేకాక పల్లెటూళ్ళలోని యహంకారశీలురుగాని స్వకులస్థులు పూర్వాచారపరాయ
ణులై కంసాలులని వ్రాసికొనుటకు హర్షింతురేమోయని ప్రతి గ్రామమునకును లేఖ
కుల కలమువట్టి యప్రమత్తులరై "విశ్వబ్రాహ్మణు"లనియె వ్రాయించవలసినదని ప
త్రికలుపంపుచుండుట సర్వజనప్రత్యక్షముకదా మమ్ములనీరీతిగా వ్రాయవలసినదని పి
చ్చిధోరణిపుట్టియుండుట యీ యొక్కకులమునకే కన్పట్టుచున్నది, "నబుద్ధిభేదం
జనయేదజ్ఞానాం". అను పైప్రమాణమునను సరించియే మనపరిపాలకులెవరెట్లు చెప్పికొ
నిన నట్లువ్రాయవలసిన దనుశాసనముఁ విధించిరి. ఇట్లుప్రభుశాసనమేకాకయుం
డినవిశ్వబ్రాహ్మణులని వ్రాయవలసినదనికంసాలులుతగాదాపఱచుటయులోకవ్యవహార
మట్లులేదుకావున లేఖకులు కంసాలులనియే వ్రాయఁబోవుటయు నిత్యాదికల్లోలము
లు తఱుచుగాఁ బొడముచుండె. ఇట్టికల్లోలములుపుట్టకుండుటకయ్యె ప్రభువు లిట్టిసుల
భశాసనముం బొనర్చిరికాని వారు జనసామాన్యమును మొత్తముఁజేసికొనుటలో బ్రా
హ్మణు లింతమంది వైశ్యులింతమంది యన్నట్లుగానే కంసాలు లింతమందనియే వ్రాసి
కొందురు. శ్లో॥ ఉత్తమాంగోద్భవా జ్జ్యేష్ఠ్యాద్బ్రహ్మణశ్చైవధారణాత్ సర్వస్యై
వాస్యసర్గస్య ధర్మతో బ్రాహ్మణఃప్రభుః బ్రహ్మయొక్కయుత్తమాంగమగుముఖమునం
దుద్భవించుటవలనను దద్బ్రహ్మకుద్భవించినవారలలో మొదటివాఁడౌటవలనను వేద
ములధరించుటవలనను ధర్మమువలనవిచారింపఁగా నీసర్వసృష్టికిని బ్రాహ్మణుఁడే ప్ర

భువను మనుస్మృతిప్రకారము బ్రాహ్మణుఁడై నందుననేగాక భగవదవతారమగుటచేఁ గూడ వ్యాసులు జగత్ప్రభువని చెప్పుటకు సంశయ ముండదు మన ప్రభువులగు బ్రిటిషువారు జనకల్లోలములుపొసఁగకుండ నీ యేర్పాటులజేసిరో జగదీశ్వరులగువ్యాసులును దత్తన్మతస్థులయభిరుచికిఁగాను నొక్కొకచో నొక్కొకదేవతకుఁ బరమోత్కృష్టత్వముంజెప్పి వారి కాయాదేవతయందుఁగలిగిన యనన్యభక్తిచే నుత్తమగతికిఁబోవు నదుపాయము లేర్పఱచెను. కాని శ్లో॥ మృత్పిండ ఏకో బహుభాండరూప స్సువర్ణమేకో బహుభూషణాని గోక్షీరమేకం బహుధేనుజాతి మేకః పరాత్మా బహుదేహవర్తీ॥ యనున్యాయమున నానా నామరూపధరులగు తత్తద్దేవతలందఱు నొక్కటేస్వరూపముకాని వేఱుకాదు. ఏ యేర్పాట్లుచేయఁబడినను దుడుకు మన ప్రభువులు గోల్డుస్మిత్తని వ్రాసికొనునట్లు శ్లో॥ ఆకాశాత్పతితంతోయం యథాగచ్ఛతిసాగరం సర్వదేవనమస్కారః కేశవంప్రతిగచ్ఛతి॥ అనుస్మరణమున సర్వదేవతలకుఁజేసిననమస్కారమును మూలపురుషుఁడగు నొక్కనికే చెందుచున్నది. అంత్యజాత్యుద్ధారమునకై పాటుపడుబుద్ధిమంతు లీజనపరిగణనములో వారివర్ణముగూడ నంత్యజబ్రాహ్మణులనియే చేర్పింపఁబ్రయత్నింతురుగాక అష్టాదశపురాణములును విధవలరమించినవ్యాసులు చేసినందున గర్భాధానమని చెప్పుచున్నారని గొణిగినవాని నాలుక నాలుకయేనా ! శివ శివా యెంతదుష్కాలమువచ్చినది, అగ్రవర్ణజులగు బ్రాహ్మణులదూషించుటయే కాక మహానుభావులగు వ్యాసులసైతము దూషింపదొరకొనిన మహాత్ముఁడు నెట్లో ప్రబలుదురుగాక. శ్రీదొరతనమువారు భట్టపాదునకు సుధన్వుఁడుంబోలె ఘదుద్యమమునకుఁ దోడ్పడుదురుగాత. "బ్రహ్మవిష్ణుమహేశ్వరులకును నింద్రాదిదేవతలకును నితరులగు ఋష్యాదులకును వ్యభిచారదోషము కలదని యా మార్గసహాయాచారి యాక్షేపించెను. ఆవిషయమై మహాత్ములకు విధినిషేధములు లేవని యీవఱకే జవాబీఁబడియె. కాక వారువ్యభిచరించినను దద్దోషాపనోదనసమర్థులు. కృష్ణుఁడు గోపికలతో వ్యభిచరించుటయే యొకటిదోషమనితోఁచెఁగాని యందఱికన్నిరూపులై విహరించుట యెట్టికార్యమో తోఁచలేదుకాఁబోలు. పరాశరుఁడు సత్యవతితో వ్యభిచరింపనేచూడు, ఆరహస్యము ప్రజలకెరికిందెలియకుండునట్లును నామెకుఁ గన్యాత్వము చెడకుండునట్లును దచ్ఛరీరమునకుండు మత్స్యగంధముమాఱి పద్మగంధమై యోజనపర్యంత మాగంధము ప్రసరించునట్లును సద్యోగర్భమున మహాతపస్సంపన్నుఁడగు పుత్రుఁడు గలుగునట్లును వరమిచ్చుట కేరివశము. కావున నఘటనఘటనాసమర్థులగు నట్టిమహానుభావుల దోషము లెంచఁబోవుట మహానర్థహేతువు. "మందయను పట్టణంబున స్కాంతరా

తికోటయొకటి కట్టుకొని ఛప్పన్న దేశాధీశులను బంధకృత్యములచే సంరక్షింపుచుండు నెడ వ్యాసులు భర్తృహరికిని వారికిని మిత్రభేదముఁగల్పించి యాకోట ముట్టడి వేయించెనఁట. అందుపైఁ బగలు సూర్యకాంతములను రాత్రిచంద్రకాంతములను జూపి రాజసేనంబఱిమార్చిరఁట. అంతటవ్యాసులుకులటలఁగొందఱినాకోట ప్రక్కఁ గాపురము పెట్టి విశ్వబ్రాహ్మణులువారితో వ్యభిచరించిరఁట. అందు కొందఱి పెద్దలు సావర్ణోత్పత్తిలేక వినష్టకర్మహీనులై సద్వృత్తివిడనాడి మెలఁగునటుల శాపదగ్ధులంజేసిరఁట. ఇట్టిపిట్టకథల నెక్కడబోఁగుచేసెనో కదా యీవర్ధకి సూర్యకాంతశిలలనుజంద్రకాంతశిలలనుమఱియు నయస్కాంతశిలలను జగంబునఁగలవు కాని యీతఁడు చెప్పినస్కాంతమా లెక్కడం గానరావు. అదియట్లుండఁ గాంతశబ్దము సంస్కృతమగు టాయిశబ్దము తెనుఁగగును. కాంతశబ్దమయః ప్రముఖసకారాంతశబ్దపూర్వమైనపుడే స్కాంత యనియగును. అట్టిచోఁ బ్రత్యేకించియే స్కాంతశబ్దముఁ బ్రయోగించుటయు స్కాంతయనుటలో మొండిద్వియైనను మొత్తమునకు సంస్కృతమే కావున నట్టిసంస్కృతశబ్దముతో టాయియను తెలుఁగుశబ్దమునకు సమాసఘటితముఁ జేయుటయు నమ్మార్గసహాయాచారిపండిత బిరుదమునకు మొదలొక అకారముంగూర్చఁ దగిలించుచున్నవి. ఒక్కస్థలమునుజూపితినే కాని యీలాటియపశబ్దము లీతనిగ్రంథమున నెన్నియోకలవు. వేయేల! యపశబ్దముల కాలవాలమనియే చెప్పవచ్చును. విషయములయందును గొంత సంస్కృతమందును నవతవకయుండుఁగాక. ఆంధ్రభాషయందుమాత్రము ప్రాచీనులగు నేతాదృ శ్శబ్దార్థ జ్ఞానశూన్యులు తెచ్చిన యపయశస్సును నవీనులగునిరంజనాదులు మాపివేయఁ జూచుచున్నారనుటకు సందేహములేదు శబ్దార్థజ్ఞానశూన్యుఁడగు నీమార్గసహాయుఁడు పండిత బిరుదమునెట్లు పెట్టుకొనెనో యాచార్యబిరుదమును నట్లె పెట్టుకొనెను. ఆతని నొక్కని నే యననేల? వర్తమానపు నిరక్షరకుక్షులందఱును నసార్థకమగు నీ యాచార్యశబ్ద మొరులుపిలిచినను బిలువకున్నను దా మొకరికిఁ బేరుచెప్పునపుడును దస్కతుచేయునపుడును మాత్రము బెట్టుకొనుచున్నవారు. అందుఁ గొందఱాచార్యులనియుఁ గొందఱాచారియనియు, ఇం దేదియుండఁదగినదియు నెరికిందెలియదు. ఈవిషయమై యొకమారు మేమేవిస్తరించి వ్రాయఁదలఁచి ప్రకృతమనుసరింతుము. పైస్కాంతరాతికోట వృత్తాంత మెట్లున్నను దచ్ఛాపదగ్ధత్వముమాత్ర మిప్పుడు సర్వజనప్రత్యక్షము. భర్తృహరి పరిమళచోళ కళింగ ధరణిమహారాజాదుల పనిపాటలు సరిగాఁజేయక యవిధేయులై వర్తించినందునను మేముసృష్టికర్తలముకావునఁ బన్నులుగట్టమని తిరుఁగఁబడినందునను వారితోడనాటులకుఁ బాత్రులగుటయేకాక కొందఱు శిరశ్ఛేదములకుఁ గూడఁ బాత్రులయిరని యాతఁడువ్రాసిన వృత్తాంతపు శ్రవణముననే వారిసత్కులప్రసూనత్వము గనుపడుచున్నవి. ఈజాతివారు ప్రథమమునుండియు దురహంకారపూరితులై

ప్రభువుల నేమి బ్రాహ్మణుల నేమి మఱికొందఱు సత్పురుషుల నేమి యనేకపర్యాయములు తిరస్కరించి యప్పుడప్పుడక్కడక్కడఁ బ్రహరణాపరాధశుల్కగ్రహణాదుల చేశిక్షితులగుచున్న మాటనిజము. శ్లో॥ ఋష్యశృంగోమృగాజ్జాతః మొదలుశునకీగర్భసంభూత శ్శౌనకాదిమహాఋషిః వఱకుఋషులు తిర్యగాదినీచయోని సముత్పన్నులనినుడి వెను పూర్వయుగముల మహాత్ములగుఋషుల సానుగ్రహకటాక్షవీక్షణమాత్రముననే సద్యోగర్భమున శిశువులుజనించుచుండిరి కావున వారలమోఘవీర్యులును మహాత్ములును శాపానుగ్రహసమర్థులును బ్రహ్మజ్ఞాననిష్ఠాగరిష్ఠులునునగుదురు. ఏయగస్త్యుఁడుకుంభసంభవుఁడని యాతఁడు చెప్పెనో యా మహానుభావుఁడు సముద్రోదకమంతయు నాపోశనము పుచ్చికొనియె విశ్వామిత్రుఁడు సృష్టికిఁ బ్రతిసృష్టియొనరించె-తక్కినమహాఋషులును నేతాదృశమహిమకలవారే గ్రుడ్డువచ్చి పిల్లను వెక్కిరించినట్లు తాదృశమహామునులదూషించుట స్వానర్థమునకే. ఆకాష్టతట్టు ప్రపంచముననేశాస్త్రమందేని యశ్రుతదృష్టపూర్వమగువిశ్వబ్రాహ్మణశబ్దమునకు "విశ్వబ్రాహ్మణఃఇమె విశ్వబ్రాహ్మణాః" అనినిష్పత్తిఁజేసెను. అదియెట్లు "విశ్వబ్రాహ్మణఃఇమె వైశ్వబ్రాహ్మణాః" అనియగునుగాని "విశ్వాబ్రాహ్మణాః" అని యెన్నటికిని గానేరదు. నవనాగరికు లితరభేదవ్యావృత్త్యర్థమై విశ్వవిశేషణముందగిల్చితిమని సమర్థించుచున్నారు. బృందావనపుర నివాసియగు నొకకంసాలి తర్కశాస్త్రమందలి లక్షణమంతయు నీ విశ్వబ్రాహ్మణశబ్దమందే సమన్వయము చేసియున్నవాఁడు. తమకు బ్రాహ్మణత్వమే లక్షణము చెప్పిన నితర బ్రాహ్మణులయందతివ్యాప్తి వచ్చునఁట. తదర్థమై విశ్వరూపమగు దళముచేఁ బూరించెనఁట. ఆహా! ఇదిచూడ "చదువవేయకముందు వరావరాయని చదువవేసినతరువాత వడావడా"యనునట్టు లున్నయది. నవనాగరికులు "కంసాలు"లని కాని "బత్తు"లని కాని పిలువఁబడుట హేయమని తలఁచుచు విశ్వబ్రాహ్మణ శబ్దవాచ్యులగుటకు వివిధ ప్రయత్నములు సేయుచుండిరికాని ప్రాచీనులు పైశబ్దములచేఁ బిలువఁబడుట కంగీకరించియేయుండిరి. అధునాతను లాచార్యులని పెట్టుకొన్నట్లే సనాతనులు "సూరాబత్తుఁడు పేరాబత్తుఁడు" అను క్రమముననె వ్యవహరించుకొనుచువచ్చిరి ఇప్పటికినిపల్లెటూళ్ళలోని పెద్దమనుష్యులుగానుండువారు కొందఱు "బత్తుఁడు బత్తుఁ"డనియే పిలువఁబడుచుండుట బహుజనులెఱిఁగినవిషయమే. కొండటి యింట్ల పేరులుకూడ "మాసాబత్తునివా"రనియు "సూరాబత్తునివా"రనియు నుండుట యిందుకుఁ బ్రబలనిదర్శనము.

వీకెలఁ గ్రుచ్చి మేనులలయించి కలంచి వధించి వీరి యా
రాటముఁ దీర్పఁ గావలయు రా యని యిద్దఱు తీవ్రకోపులై 311

శా॥ ప్రావీణ్యస్ఫుటశక్తి నిద్దరు సమగ్రస్ఫూర్తిఁ గుంతాహతిన్
మావుల్ ద్రెళ్ళ మదేభముల్ దెఱల సైన్యశ్రేణులుం గూల సం
రావంబొప్పఁగ నప్పళించి సమరారంభోత్సవంబొప్పఁగా
గోవిందాయని పూర్వపశ్చిమములన్ ఘూర్ణిల్లి రొక్కుమ్మడిన్ 312

సీ॥ ఏనుంగుగమి సెల్లఁ బీనుంగులుగఁ జేసి హరులను బెక్కుమోహరులఁ ద్రుంచి
యధిశతాంగముల శతాంగంబులుగఁ గూల్చి భటులను గాలునిభటులకిచ్చి
వర్మంబు లాచూర్ణకర్మంబులుగఁ దుల్చి తనువులు తనువుగాఁ దఱిఁగివైచి
కోటీరములు భగ్నకోటీరములు జేసి తొడవులు పుడమికిఁ దొడవు జేసి
మస్తకంబులగములు సమస్తభూత। పూగములకెల్లఁ బూగముల్ గాఁగఁ ద్రుంచి
పఱచుజనులకు విధులేర్పరచు నాదు। మాటునం జొచ్చి మనుఁడని సాటిరవుడు

మ॥ పరువుల్ చూపిన నార్గ్గొండధరక్ష్మాపాలుండు కోపంబునన్
సుర తౌరాయనఁ జాపమెక్కిడి గుణస్ఫూర్తిధ్వనుల్ మ్రోయ ని
ష్ఠురశాతాశుగవర్షధారలను దచ్ఛూరద్విషోద్యత్క్షమా
ధరముల్ గప్పిన దొడ్డనాయఁడు తనుత్రాణంబు ఛేదిల్లఁగన్ 314

కం॥ హనువునఁ దనువునఁ బాహువులఁ। గనుబొమలం బాదములను గంఠంబున డొ
క్కను వక్షంబునఁ బ్రక్కల। వెనుకొని బాణములు నేదు వెడలఁగినభంగిన్ 315

ఆ॥ వజ్రనిభములైన వాఁడితూపులు మేన। నొక్కపెట్టనాట నొల్లఁబోయి
కెరలిలేచి ఖడ్గఖేటకంబులుగొని। ధరణివిభునిమీదఁ దారసిల్లె 316

కం॥ జనపతి నిశితప్రదరము। నను మకుటమునొంప నొడ్డనాయఁడు ఖేటం
బున నొడ్డి ఖడ్గధారన్ దునిమె ధరావరునిధనువుఁ దునియలుగాఁగన్ 317

ఆ॥ తునియలైనధనువు దొరగివేఱొకవింట। నారసముల దొడ్డనాయు సేయ
మండలాగ్రధార ఖండించెఁ జాపంబు। లెన్నిబుచ్చికొనిన నన్ని ద్రుంచె 318

కం॥ సాధనవై కల్యత భూ । నాథుఁడు వెసఁగ్రైన దొడ్డనాయుఁ డగణిత
క్రోధమున ఖడ్గధారచే । రోధి వెసం దఱిగె నిజవిరోధులు బెదరన్ 319

ఆ॥ అశనిపాతమున మహావనీజముగూలు । పగిదిఁ బడిన భూమిపతినిఁజూచి
సైన్యపతులు మంత్రిసామంతవరులెల్ల । నురువశింప బలను లుక్కుమిగిలి 320

కం॥ పొదలిన తెప్పలనీఁదున్ । మదమున గాంగేయధార మాఱ్కొని పగఱన్
పదమదముఁజేసి యొక్కటి । కదనంబున మంత్రివరుల గళములు ద్రుంచెన్॥ 321

ఉ॥ పారెడి సేన వెందగిలి పట్టివధించి చమూపతుల్ మహా
క్రూరతనగ్గమైనఁ బడ గ్రుమ్మి విరోధులఁ గూరకోతగా
నూరియులం దెఱల్చి పొడసూపుచు నిడ్డఱు సార్గ్లగండి బా
జారున ధీరులై విజయశంఖములొత్తిరి నింగి మ్రోయఁగన్। 322

తే॥ చావఁగాఁజిక్కినట్టి గోసాయులయిదు। వేలుఁ గుమిగూడి యొక్కటఁ గెలువోడ్చి
వినుఁడు దొరలార! పగవారి వెదకి వెదకి । కానమింకేమిసేయ మాకానతిండు॥ 323

చ॥ అనవిని దొడ్డనాయుఁడును నంత్యజవీరులతోడ మీఱ లా
జనపతిసౌధపంక్తుల బజారములన్ వెసఁ జొచ్చి చూచి త
ద్ధనములు రత్నభూషణవితానము చిత్రపటాళి తిస్తకాం
చనరచితాగ్రపాత్రికలు సర్వమునిచ్చట రాశిఁబోయుఁడీ॥ 324

తే॥ ఆలసింపక తెమ్మన్న నరిగివార । లమితవస్తుప్రతానముల్ సెమకి తెచ్చి
ముడియలన్నియుఁ వేర్వేఱవిడిచిపోసి । వెరసిజెప్పిరివాని వేర్వేఱఁజూపి॥ 325

సీ॥ ఇవిరత్నహారంబు లివిపద్మరాగస్థగితకుండలంబు లంచితగుణాఢ్య!
ఇవిహారకటకంబు లివిమౌక్తికచ్ఛత్రములు హేమభాజనంబులు మహీశ
యవిశక్రనీలమోహనముద్రికలు పుష్యరాగభూషణములు రాజవినుత!
యివిగారుడోదీర్ణ నవకటీసూత్రసంచయ మల్లురాజరాజప్రధాన!
యవియునానావిచిత్రచీనాంశుకములు । గలయఁగనుఁగొను పసినిభృంగారికలును
లెక్కమిగిలినవింక నీకొక్కమునకు । నిలుకులే దివి రాసుమాడలు మహాత్మ! 362

కం॥ అని చెప్పి మాపనాయఁడు । గనుఁగొని తత్పురవరమునఁగలధనికుల క
ష్టనమప్పులిచ్చి కొంతఁ । దన వెంటం దెచ్చె రాజదర్శనమునకున్॥ 327

వ॥ ఇట్లు తెచ్చి. 328

సీ॥ విజయశంఖధ్వనుల్ వీతేర దుందుభిధ్వానంబు భూనభోంతరమునిండ
రమణులు మంగళారతులెత్తిపాడంగ గవగూడి వందిమాగధులుబొగడ
భటులు ఖేంకృతులతోఁబరువులుబాఱంగఁ గవులు ఘేయని సుశాంకములుజదువ
గణికాంగనలు నృత్తగతులనటింపంగ సద్విజుల్ మంగళాక్షతలుజల్ల
పౌరకాంతాజనంబులు భర్మహర్మ్య । జాలములనెక్కి చూడ సుర్జాలరాజ
వీధి మరకతపల్యంకికాధిరోహుఁ । డగుచు నల్లంకమానాథునగరిఁ జొచ్చె॥ 329

వ॥ ఇట్లు రాజసభాంతరాళంబుఁ జేరి.

కం॥ ధరణీశ్వరునకు మ్రొక్కుడి । సరస సుప్రగావ్యామిచ్చి సమరక్రీడా
పరవశుఁడై తద్ధాత్రీ । వరుఁ డీల్గటలాదిగాఁగ వర్ణించి వెసన్॥ 3?9

కం॥ తెచ్చినభూషణములు తన । మిచ్చిన్నృపాలాజ్ఞ నింటికేగి సుతులతో
నచ్చట రిపులు శరంబుల । గ్రుచ్చినగాయములు జెప్పికొని సుఖముండెన్॥ 331

వ॥ ఇట్లు దొడ్డనాయుని పరాక్రమమంత్రోపాయంబులం బ్రజాపరిపాలనంబు సేయుచుండి యల్లంకమాకాంతుండు నిజాగ్రకాంతయగువీరవిద్యాదేవియందు మల్లికార్జునకరుణావిశేషంబున బాలమల్దేవులనుపుత్త్రత్రయంబుఁ బడసి సుఖంబున్న యావసరంబునం గొన్నిదినంబులకు నాయకీమాయోపాయంబున నమ్మహీశ్వరుండు లోకాంతరంబు నొందెనని విని మునులిట్లనిరి. 333

కం॥ నాయకురాలన నెవ్వతి । యాయమజన్మప్రకారమది యెట్టిది త
న్మాయోపాయంబులచే । నాయవనీశుండుబోలియుఁ టదియెట్లులో కో॥ 334

వ॥ అనియడుగుటయు. 335

ఉ॥ ఆణవజిత్ప్రవీణ ! వినయాంచితసత్యధురీణ ! నిత్యక
ల్యాణ ! సమస్తసత్కవిపిలాసవచఃపరిపూర్ణ ! దీనపం

త్రాణ! ధరాధినాయకసుతస్థిరకీర్తిలతావృతాష్టది
క్కోణ! సుధీసువర్ణమణికోమలశాణ! కృపాలసద్గుణా! 336

మాలిని.

పరహితశుభశీలా! పంకజాక్షానుకూలా!
యరినికరవిఫాలా! హారికీర్త్యాలవాలా!
సురుచిరగుణజాలా! సూరిచిత్తాబ్జఖేలా!
విరహితభవజాలా! వీరవిద్యావిశాలా!

గద్య.

ఇది శ్రీమన్మల్లికార్జున కృపాలబ్ధ కవితాప్రకాండ ముదిగొండభోగ మల్లేశ్వరారాధ్యపుత్ర సద్గుణసముద్ర వీరభద్ర ప్రణీతంబైన మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

సంపూర్ణము.

ర్గళమం దోఁకటతిత్వరం దిరిఁగ నాకాశంబునన్ భానుమం
డలమున్ వెన్కఁని కేతు వీకరణిఁ జుట్టుంబెట్టుచున్నట్టుగాన్॥ 110

కం॥ ఱెక్కలువిఱిగినకొండన । రక్కసుఁడిటునొచ్చియుండఁ గరాళాస్యమునన్
వెక్కసమగు నెఱమంటల । గ్రక్కుచు బలముకు నుఱికి కబళింపంగాన్ 111

మ॥ లయకాలాకృతినంతనింద్రుఁ డెదుటన్ లక్షించి దంభోళిచే
రయమొప్పారఁగ నమ్మహాచలునిమూర్ధం బుద్ధతిం ద్రుంచె ని
ర్భయవృత్తిం జయలక్ష్మి దన్నువరియింపన్ సొంపువాటింపఁగా
నియతప్రక్రియఁ దత్కిరీటమణులన్ నీరాజనంబిచ్చుచున్॥ 112

వ॥ అంత

కం॥ హతశేషనిశిచరావళి తతశేషనివాసమందుఁ దతిజయరమతో
శతమన్యుఁ డుత్సవంబున । గతమన్యుం డగుచు శౌరికడ నిలుచుటయున్॥ 114

కం॥ కురిసె నెఱివిరులవానలు । పిరిసెదిగంతములఁ దమము విస్ఫుటరవమున్
మొరసె సురదుందుభులు కడు । మెఱసెన్ నటనమునరంభ మింటం జంటన్॥

చ॥ ప్రణుతసుధీ మనోభవనరంజన దీనదివ్యకన్యకా
మణి విమలాచ్ఛకైరవ హిమచ్ఛవిరూప విరూపయుక్కృత
ప్రణమ జపప్రసన్నతనుభాగవనీప వనీపకార్తివా
రణమహిమానుభావ గుణరత్నకలాప కలాపభూషణా॥ 116

కం॥ చరఖచరసుఖచరాసుఖ । చరహరశబరేశవినుత చక్రదళితభీ
కరమకర ఖరకరాహిమ । కరశుభకరనయన పన్నగప్రభుశయనా॥ 117

ఉత్సాహవృత్తము.

కలహకీలక విధిబాలక నుతశీల ! పద్మినీ
దళవిశాలనయన ! తాళధారిఖేల! దోర్బలో
చ్చలితశైల ! జలదనీల ! స్వర్ణచేల ! వర్ణని
ర్మలకపోలఫలకలోల ! మకరలీలకుండలా! 118

గద్య.

ఇది శ్రీమద్వేంకటరమణకరుణాకటాక్ష సంప్రాప్త సారస్వతవైభవ వాక్క
యామాత్యతనూభవ రసికజనహృదయంగమ సంగీతసాహిత్యధౌరంధర్య
రాయసవెంకటమంత్రివర్య ప్రణీతంబైన లక్ష్మీవిలాసంబునందుఁ
ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

లక్ష్మీవిలాసము.

—:(o):—

తృతీయాశ్వాసము.

కం॥ శ్రీరమణీ రమణీయ వి। హారోచిత హారయుత భుజాంతర ! పవనా
  హారిఫణాఫణాన ర్తన । హారిపదక్రమణ ! వెంకటాచలరమణా! 1

వ॥ అవధరింపుము తరువాతివృత్తాంతంబు జనమేజయునకు వైశంపాయనుండి
ట్లనియెఁ దదనంతరంబున. 2

కం॥ కలకలకలకుమూలముగను । కలకలముజనించె నపుడె గ్రక్కునరంభా
  కలకంఠీభావము కల। కలనగు చుడిగె విమల కమలాక్షుండై॥ 3

మ॥ ఘనశృంగారరసాన్వితంబగు నిజాకారంబుతో నిందిరా
  వనితారత్నము చెంత శాంతసుమనోవల్లీ సమీపావలం
  బనగోలంబములీలనుండి జయశుంభద్భూతిచే నిట్లు వ
  చ్చినజంభారి బహూకరించి యపు డాసింహప్రతీరంబునన్॥ 4

సీ॥ రవిచంద్రబింబముల్ రమణీయ మణిమూర్తి కాతపత్రద్వయంబగుచునిల్వఁ
  దరళితారుణ గరుత్తతులచే ఖగరాజు మహనీయబిరుద చామరములిడఁగఁ
  జంకఁజేతులు వెట్టి జలజాసనేశాన కులిశభృత్ప్రముఖులు గొలువు సేయ
  వేర్వేఱఁబొడఁగను విబుధులఁ గనకవేత్రమున సేనాని పరాకు దెల్ప
  సురగపతిపేరయఁబడి గెలు వరిగె త్తె। నమరు తద్భోగరచితసింహాసనమునఁ
  గమలయును దానుఁ బేరోలగముననుండె। దివిజహృద్వర్తి పరవాసుదేవమూర్తి

చ॥ శరణని చేరి మ్రొక్కెడరుచారణకిన్నరసిద్ధసాధ్యఖే

చరగరుడోరగాధిపులు స్వామి! పరాకవధారు దేవ! హె
చ్చరికయటంచు వేత్రధరసంతతి హుంకృతులన్ నుతింపఁగా
వరవిభవాప్తి నిట్లు హరి వార్ధిదరిం గొలువున్న యత్తఱిన్॥ 6

సీ॥ శరజాతవిఖ్యాత సంపదసెనఁగు బృందారకవాహినీ నాయకుండు
కలితతరంగ రంగత్కళాకేళిచేఁ దేజరిల్లు సరస్వతీప్రియుండు
రాజమానానంత రత్నసంగతిఁ గాంచి యలరు కుముద్వతీప్రాణవిభుఁడు
విశదమైనదిగంత విశ్రాంతకీర్తిచే శ్రీమించు తామ్రపర్ణీవిభుండు
శైలజాతాశ్రయోచిత సద్గుణాళిఁ । జెలఁగి యుత్సాహమునఁ బొంగు సింధుమౌళి
యపుడు తవకూఁతు నిందిర నంకపాళి । నుంచికొలువున్న హరిఁ బొడఁగాంచు బాళి॥

సీ॥ లాలితోత్కలికానలంబితోన్నాళ ప్రకాశిత పుండరీకంబులెత్తి
శుభకరకంకణస్ఫుటనాద సంగతి విశదప్రకీర్ణ తద్వితతిఁ దాల్చి
భూరికాండోచ్చ్రయస్ఫురితచాంచల్య భాస్వర మీనమకరధ్వజంబుఁ బూని
యభ్రవిభ్రాజన్ముఖామోద రుచిరానురాగ షట్పదగీతరవముఁ జూపి
విపులశృంగారరసమెల్ల విస్తరిల్ల । నదులు మూర్తీభవించి యున్నతి వహించి
వెనుకనూడిగములు సేయ వైనతేయ । గమనుఁ గనవచ్చె శుభవాటి కడలిమేటి 8

మ॥ పదలాలిత్యములన్ సరస్వతి కళాపాండిత్యముల్ జూప బా
హుదకైదండ యొసంగ వేత్రవతి సాహోనాదముల్ సేయ న
ర్మద హాస్యోక్తుల నవ్వుగిల్కొలుప సమ్యగ్ఖ్యాతి నీరీతి వ
చ్చి దయారాశి రమావిలాసిఁ బొడఁగాంచెన్ వార్ధి సేవార్థియై 9

కం॥ అడుగులకుఁ దనగభీరత । మడుఁగులు గాసించి మ్రొక్కి మధువర్దను బ్రా
నుడుగులఁ బొగడుచు వెడగుల । బడుగుల మముఁ బ్రోవుమనుచుఁ బ్రార్థనతోడన్

కం॥ హారముఁ జంద్రకళాద్యా । హారము సౌఖ్యతర సప్రహారము శ్రితనీ
హారము నొక్కటి గొని యుప । హారముగాఁ జేసి శ్రీవిహారికివనియెన్ 11

కం॥ తారకపటలీనటన వి । దారకవర్తులతఁ దనరుఁ దావుల నిది బృం
దారకనాయక శన మం । దారము నహసించుఁ బొగడఁదరమె గుణాప్తిన్ 12

లక్ష్మీవిలాసము.

మ॥ రమయున్ నీవు విశాలసౌధమున వర్షావేళఁ గ్రీడింపుచోఁ
దమ మాఁద్రేడితమైన రాత్రులఁ దదంతస్థాంతరిక్షావకా
శము సెన్ నిర్మలతారకాప్రకరమై చంద్రోదయంబై యథా
ర్థముగా వెన్నెలగాయుచుం గురియు నీహారంబు నీహారముల్॥ 13

సీ॥ క్రీడావనము విలోకింప నేగెడు వేళఁ దరులెల్లఁ గోరకితములఁ జేయు
ద్రాక్షపందిరిక్రిందఁ దగవిశ్రమింపుచో రసగుళుచ్ఛములు తత్ప్రతిజనించు
బంగారుచవికెలోఁ బవ్వళించిన మౌక్తికములజల్లుల మేలుకట్లఁ గూర్చు
రత్యంతమునఁ గల్వరారాలవసియింపఁ గర్పూరధూపము మైకాకఁ దీర్చు
వేగ నీదండ నీదండ వెలయు రమయు। నీవు వేమాఱు వే మారుచేవడింటి
ప్రేమఁ దలాలించి లాలించి "ముదిత! మనకు। బ్రాణవిహార విహారతా స్థి" కనఁగ

కం॥ నీ పేరున కుల్ మొదలుగ। నీ పేరు చిరవ్రతములనెసఁగనోసిరియై
నీ పేరుగమునఁ దత్కృప నీ పేరున వెలయు హరి! గ్రహింపుము దీనిన్ 15

కం॥ దామము దవగుణితశుధా। ధామము పరిమళ వికళిత తామరస దళో
ద్దామము మోహనమగు నీ। దామము నీ కరుణఁగనెఁగదా మముఁ బ్రోవన్ 16

కం॥ దామోదర నామమునన్। దామోదర సంబు నీకహార్యమె? హరి! యీ
దామోదర విదురాక్రం। దామోద రభసము నిన్ను నలరించుఁ జుమీ 17

కం॥ కొమ్మని యిది యురమున నిడు। కొమ్మని హారంబొసంగఁ గుతుకాన్వితయా
కొమ్మ నిరీక్షణమునఁ జే। కొమ్మనినూచింప నందుకొని శ్రీపతియున్ 18

ఉ॥ ఆ వరతారహారముఁ బ్రియంబునఁ జేరదవై చికొంచు శ్రీ
దేవికినోరధంబుఁగని తీసి తదీయగళంబుఁ జేర్చు క్రీ
డావతి సూర్మినీయ మగుడంగొను నిచ్చు గ్రహించు నిట్టు లీ
లా విభవంబు సల్పి నవలా కొసఁగెన్ హరి కంఠహారముల్ 19

...కత నీన నటించి దనుజేంద్రవిరోధి ...చి ర
త్నాకర! యేమి నీకు? శుభమా? కుశలంబుగనున్న హారి? మం
దాకినియాదిగాఁ గలుగుదారలు ప్రేమముతోడ నందజా

24 సైదు ఖాసింసాహెబుగారు, ఫారెస్టుగార్డు, చింతపల్లి.

25 చింతపల్లి వెంకటప్పయ్యగారు, గరికెపాడు.

26 వుప్పలపాటి వెంకటసుబ్బయ్యగారు, కరణం వుప్పలపాడు.

27 గోరంట్ల పున్నయ్యగారు, డిటో.

28 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి.

29 చింతలచెర్వు గోవిందరెడ్డిగారు, గ్రామమునసబ్, చంద్రాజుపాలెం

ఈ నెలసొమ్ము చెల్లించినచందాదార్లు

1 చింతపల్లి చెలమయ్యగారు. కరణం, మేళ్లవాగు.

2 తంగిరాల పిచ్చయ్యగారు, యాదగిరిపల్లె. [నరసరావుపేట.

3 గట్టుపల్లి శ్రీరాములుగారు, లోకల్ ఫండు, వోవరుసీయరు.

4 మంచికంటి వెంకటరామయ్యగారు. కంట్రాక్టరు. నరసరావుపేట

5 వాసిరెడ్డి వెజ్జయ్యగారు, చేబ్రోలు.

6 అక్కిరాజు శంకరయ్యగారు. విలేజిమున్సిబ్ మాచవరం.

7 గూడపాటి సూర్యనారాయణగారు. గుడివాడ.

8 రేవూరు నరసింగరావుగారు, కరణం. రామాపురం.

9 వెంట్రప్రగడ వెంకటరామయ్యగారు, వెంట్రప్రగట.

10 దేవరకొండ జగన్నాధరావు గారు, తాలూకా హెడ్క్లార్కు, గురిజాల.

11 మేజరమెట్ల రామయ్యగారు, దేచవరం.

12 మృత్తింటి వెంకటేశ్వర్లుగారు, బెజవాడ.

13 మొనమండ్ర లక్ష్మీనారాయణగారు, బెజవాడ.

14 మంగెనపూడి బుచ్చిరామశర్మగారు. పెదమక్కెన.

15 మల్లాది పున్నయ్యగారు, రివిన్యూయినస్పెక్టరు, సంతమాగులూరు

16 అక్కిరాజు లక్ష్మీనారాయణగారు, కరణం. గుత్తికొండ.

17 లంకా లచ్చయ్యశాస్త్రిగారు, గాదెవారిపల్లె.

ప్రధాన పోషకులు.

1 శ్రీశ్రీ జగద్గురు విరూపాక్షస్వాములవారు

పోషకులు.

1 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు, మక్తాదార్, చోల్లేరు.
2 పులిపాక పూర్ణయ్య పంతులుగారు, వకీల్, నర్సరావుపేట.
3 రంగావఝుల హనుమయ్యగారు, జిల్లాకోర్టువకీలు, గుంటూరు.
4 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల
5 రామసింగుగారు, నెల్లూరు.
7 పోతేపల్లి రాజేశ్వరరావు, దేశముఖుగారు, పెద్దపల్లి.
8 దేవరాజు మురళీధరరావుగారు, వ్రాండెల.

'గీరతము.'

ఇందు 1 ఈశ్వరసేవ, 2 జీల్గుబెండు, 3 మేకుబిగింపు, 4 శాంతింపు, 5 మందలింపు, లోనగుపర్వములుగలవు. అన్నిటిలో 5 వ పర్వము పెద్దది. 2, మాసములలో తయారగును.

దీనివెల రు 1-0-0 మాత్రము.

వలయువారు,

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, "శతావధాని,,

వైజయంతీప్రెస్సు, బందరు, అనివ్రాయవలెను.

'కామేశ్వరి.'

మాసమునకేబది పుటలవంతున చెన్నపురిలో ప్రచురింపబడు చుండిన యీపత్రిక 1911 సం॥ 1 వ సంచిక మొ. కావ్యస్థాన మలంకరించినది. ఇందు గవితావిమర్శనము, ఖండనముండనమును గలవు. చందా సంవత్సరమునకు రు 2-0-0 లు.

వలయువారు:—పత్రికాధిపతులగు పురాణం సూర్యనారాయణ తీర్థులు,

19 వ నెం॥ ఇల్లు గోవిందప్పనాయనివీధి, చెన్నపురి. అనివ్రాయవలెను.